ChimataMusic.com

## అబ్బో నేరేడుపళ్ళు.. అబ్బాయి కళ్ళు అల్లోనేరేడు పళ్ళు...

**చిత్రం: సొమ్మొకడిది సోకొకడిది (1978)**

**పాడినవారు: S P బాలు, S జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: రాజన్ - నాగేంద్ర**

---

**పల్లవి:**

అబ్బో..
అబ్బో నేరేడుపళ్ళు.. అబ్బో నేరేడుపళ్ళు..
అబ్బాయి కళ్ళు అల్లోనేరేడు పళ్ళు..
పులుపెక్కే పోకళ్ళు, కైపెక్కే ఆ కళ్ళు..
లేలేత కొబ్బరినీళ్ళూ..

అబ్బో నేరేడుపళ్ళు..
అబ్బాయి కళ్ళు అల్లోనేరేడు పళ్ళు..

ఆ..హెహెహేహే..యాయయయాయయ..

అమ్మో గులాబిముళ్ళు..
అమ్మాయి కళ్ళు గుచ్చే గులాబి ముళ్ళు..
ఎరుపెక్కే చెక్కిళ్ళు..ఎదలోన ఎక్కిళ్ళు..
కోరేది కొబ్బరినీళ్ళూ..

అమ్మో గులాబిముళ్ళు..
అమ్మాయి కళ్ళు గుచ్చే గులాబి ముళ్ళు..

చరణం 1:

ఆ గిరజాల సరదాలు చూస్తుంటే..
అబ్బో..విరజాజి విరబూసి పోతుంటే..
ఆ గిరజాల సరదాలు చూస్తుంటే..
అబ్బో..విరజాజి విరబూసి పోతుంటే..

నూనూగు మీసాలు చేస్తున్న మోసాలు..
నే తాళలేనమ్మో ఈ రోజు..
నే కొల్చలేనమ్మ ఆ ఫోజు..

పగటి చుక్క అమ్మాయీ.. వగల మారి సన్నాయీ..
మోహాలు దాహాలు నాలో చెలరేగుతున్నాయీ..

అమ్మో గులాబిముళ్ళు..
అమ్మాయి కళ్ళు గుచ్చే గులాబి ముళ్ళు..

అబ్బో నేరేడుపళ్ళు..
అబ్బాయి కళ్ళు అల్లోనేరేడు పళ్ళు..

చరణం 2:

ఆ జడ పొడుగు మెడ నునుపు చూస్తుంటే..
ఆ అడుగడుగు నీ వెనకే పడుతుంటే..
ఆ జడ పొడుగు మెడ నునుపు చూస్తుంటే..
ఆ అడుగడుగు నీ వెనకే పడుతుంటే..

నీలోని అందాలు వేస్తున్న బంధాలు..

నేనోపలేనమ్మా ఈరోజు..
నేనాపలేనమ్మా ఆ మోజు..

అదును చూచు అబ్బాయీ..పగలు చుక్క రాదోయీ..
మూడుముళ్ళూ పడేదాకా..కాస్త నువ్వు ఆగవోయీ..

అబ్బో నేరేడుపళ్ళు..
అబ్బాయి కళ్ళు అల్లోనేరేడు పళ్ళు..
పులుపెక్కే వోకళ్ళు, కైపెక్కే ఆ కళ్ళు..
లేలేత కొబ్బరినీళ్ళూ..

ఎరుపెక్కే చెక్కిళ్ళు..ఎదలోన ఎక్కిళ్ళు..
కోరేది కొబ్బరినీళ్ళూ..

అమ్మో గులాబిముళ్ళు..
అమ్మాయి కళ్ళు గుచ్చే గులాబి ముళ్ళు..

యాయయ యాయాయ..యయాయ..యయాయ యాయయా..
యాయయ యాయాయ..యయాయ..యయాయ యాయయా..